క్లుప్తంగా

ఎన్‌ఏసీ-2024 మాక్ టెస్ట్‌కు విశేష స్పందన


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బొంరాస్‌పేట : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్ ఏసీ-2024 మాక్ టెస్ట్‌కు మంగళవారం 214మంది విద్యార్థులు హాజరయ్యారు. జాతీయస్థాయిలో విద్యా ప్రమాణాలను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రాష్ట్ర, జిల్లా, మండలస్థాయిలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మాక్ టెస్ట్ నిర్వహిస్తోంది. ఈ క్రమంలో మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ ఎస్‌లో జీహెచ్‌ఎం హరిలాల్ పర్యవేక్షణలో పరీక్షను నిర్వహించారు. ఇందులో డీసీఈబీ ఇన్‌చార్జి నమ్యానాయక్, కాశయ్య, రమేశ్, ఇజాజ్ హైమద్, కృష్ణ, రిజ్వాణ, మల్లయ్య, నర్సింలు పాల్గొన్నారు.

లైట్లు ఏర్పాటు చేయండి
తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి


స్థలాన్ని పరిశీలన చేస్తున్న అధికారులు

మోమిన్‌పేట: వినాయకుల నిమజ్జనం సమయంలో చీకటి పడుతుంది. ఆయా ప్రదేశాల్లో లైట్లు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం నందివాగు ప్రాజెక్టు వద్ద నిమజ్జనం చేసే స్థలాన్ని ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎస్‌ఐ అరవింద్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బారికేడ్లు ఏర్పాటు చేసి, విగ్రహాలను నిమజ్జనం చేసే వ్యక్తులను మాత్రమే అనుమతించాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులకు పూర్తి సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు లక్ష్మారెడ్డి, సుభాశ్‌గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

నిమజ్జనంలో జాగ్రత్తలు తప్పనిసరి
కరన్‌కోట్ ఎస్‌ఐ విఠల్‌రెడ్డి



తాండూరు రూరల్: వినాయక నిమజ్జనంలో నిర్వాహకులు పలు జాగ్రత్తలు పాటించాలని కరన్‌కోట్ ఎస్‌ఐ విఠల్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చెరువులు, కుంటల వద్ద జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వినాయక ఊరేగింపు సందర్భంగా విద్యుత్ వైర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదని తేల్చి చెప్పారు. ఊరేగింపు సందర్భంగా వాహనాల వద్ద చిన్నారులను గమనించి వాహనాలు నడపాలని పేర్కొన్నారు. మద్యం తాగి గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు

సాయిబాబా సేవలో స్పీకర్



అనంతగిరి: స్పీకర్ ప్రసాద్‌కుమార్ మంగళవారం మహారాష్ట్రలోని షిరిడిసాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేసి, ఘనంగా సన్మానించారు. ఆయన వెంట మహారాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి రాధాకృష్ణ, మంత్రి వీకే పాటిల్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపీపీ లక్ష్మీబాయి కన్నుమూత


లక్ష్మీబాయి (ఫైల్)

బషీరాబాద్: మండల కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీపీ లక్ష్మీబాయి (85)కన్నుమూశారు. మండలంలోని జమ్లానాయక్‌తండాకు చెందిన లక్ష్మీబాయి గత కొంతకాలంగా అనారోగ్యం బాధపడుతూ సోమవారం అర్ధరాత్రి మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం స్వగ్రామం జమ్లానాయక్‌తండాలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు జరిపారు. ముప్పై సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీపీగా పని చేసిన ఆమె చనిపోయే వరకు కూడా అదే పార్టీలో కొనసాగారు. ఆమె మృతిపై పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

ఆఫీసర్లు లేక.. పాలన సాగక!

- మండల పరిషత్ కార్యాలయంలో ఇద్దరే అధికారులు
- మిగతా పోస్టులన్నీ ఖాళీ
- ఇన్‌చార్జి ఉద్యోగులతో నెట్టుకొస్తున్న వైనం
- పనులు కావడంలేదంటూ ప్రజలు ఆవేదన


ఎంపీడీఓ కార్యాలయం

దౌల్తాబాద్: మండల కేంద్రంలో అధికారులు లేకపోవడంతో పాలన గాడి తప్పుతోందని ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 35 గ్రామపంచాయతీలు, 45వేలకు పైగా జనాభా ఉన్నారు. అనునిత్యం ప్రజలతో మమేకమయ్యే మండల పరిషత్ భవనం సిబ్బంది లేక వెలవెలబోతోంది. ఎటు చూసిన ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. మండలంలో 9 పోస్టులు ఉండగా ఇద్దరు మాత్రమే రెగ్యులర్ అధికారులు ఉన్నారు. మిగతా పోస్టుల్లో కొంతమంది ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తుండగా, మిగతా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎంపీడీఓ విజయలక్ష్మి బదిలీ కాగా, ఇక్కడనే ఉన్న ఎంపీఓ శ్రీనివాస్‌కు పూర్తిస్థాయిలో ఎంపీడీఓ బాధ్యతలు అప్పగించారు. ఎంపీఓ పోస్టు ఖాళీ అయింది. గత కొన్నేళ్ల సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్, టైపిస్టు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎంఈఓ, ఏఈలుగా ఇన్‌చార్జిలే విధులు నిర్వర్తిస్తున్నారు. ఇక రెగ్యులర్ ఉద్యోగాల్లో జూనియర్ అసిస్టెంట్, ఎంపీడీఓ మాత్రమే కొనసాగుతున్నారు. కొద్ది రోజుల్లో పంచాయతీ ఎన్నికలు రానున్నాయి. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ఇతర పనుల్లో బిజీలో ఉన్నారు. ఈ క్రమంలో అధికారుల ఖాళీలు ప్రజలకు ఇబ్బందిని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఎంపీఓ, సూపరింటెండెంట్ పోస్టులు ఖాళీగా ఉండడంతో మండల పరిధిలోని గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు లేకపోవడంతో పరిపాలన గాడి తప్పిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అజామాయిషి చేసేవారు లేకపోవడంతో ఆడిందే ఆట.. పాడిందే పాట అన్న చందంగా మారింది. వివిధ పనుల మీద మండల పరిషత్ కార్యాలయానికి వచ్చే జనాలకు అధికారులు లేక, ఎనులు కావడం లేదని, అసహనంతో వెనుదిరుగుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యా ఉన్నతికి కట్టుబడి ఉన్నాం

డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కుల్కచర్ల: విద్యావ్యవస్థ ఉన్నతికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పీఆర్టీయూ మండల శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించి, నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావ్యవస్థ ఉన్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు రాజకీయాలకు అతీతంగా విద్యాకమిషన్ ఏర్పాటు చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. ఉపాధ్యాయ సంఘాలు సైతం సహకరించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వల్లూరి రాఘవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బస్వరాజు, గౌరవ అధ్యక్షుడిగా నర్సింలు, కార్యదర్శులుగా శేఖర్, భరత్, మహిళా కార్యదర్శి మౌనిక, ఉపాధ్యక్షుడిగా సంతోష్, మహిళా ఉపాధ్యక్షురాలు అనురాధలు ఎన్నికైయ్యారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు అమర్నాథ్, శేరిలింగపల్లి మండల పీఆర్టీయూ అధ్యక్షుడు హన్మంతు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు భరత్‌కుమార్, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ ఆనందం, కేజీబీవీ ప్రత్యేకాధికారిదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నూతన సభ్యులను సన్మానిస్తున్న నాయకులు


ధారూరు: ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..


వికారాబాద్: తొర్మామిడిలో..


తాండూరు టౌన్: ధన్‌గర్‌గల్లీలో..


తాండూరు టౌన్: మల్‌రెడ్డిపల్లిలో అన్నదానం

జైజై గణేశా..

నాలుగు రోజులుగా జిల్లాలోని ఆయా మండపాల్లో వెలిసిన గణనాథులు పెద్ద ఎత్తున పూజలందుకుంటున్నారు. భక్తులు ఉదయం, సాయంత్రం వేళల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, భక్తులు మండపాలకు తరలివచ్చి గణనాథులను దర్శించుకుంటున్నారు. పలు చోట్ల నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేస్తున్నారు. చిన్నారులు, యువత ఉట్టి సందడి చేస్తున్నారు.

– సాక్షి, నెట్‌వర్క్


తాండూరు: పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి


తాండూరు రూరల్: కోటబాసుపల్లిలో ప్రసాదం పంపిణీ చేస్తున్న నిర్వాహకులు


యాలాల: ఎన్కెపల్లిలో భక్తులకు అన్నదానం చేస్తున్న గ్రామస్తులు

ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా గోవర్ధన్



దోమ: బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడుగా గోవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం వికారాబాద్ పట్టణంలో జరిగిన జిల్లా ఓబీసీ మోర్చా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెన్న ఈశ్వరప్ప నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ పటిష్ఠతకు కృషి చేస్తానన్నారు. బూత్‌స్థాయిలో బీజేపీ సభ్యత్వాలను నమోదు చేయించి, మండలంలో పార్టీని బలోపేతం చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా చూస్తానని తెలిపారు.

ఐనెల్లిలో స్త్రీనిధి రుణాలపై విచారణ

తాండూరు రూరల్: మండలంలోని ఐనెల్లి గ్రామంలో స్త్రీనిధి రుణాల రికవరీపై మంగళవారం స్త్రీనిధి వికారాబాద్ రీజనల్ మేనేజర్ ఉదయ్‌కుమారీ విచారణ చేపట్టారు. గ్రామంలో దాదాపు 35 మహిళా సంఘాలు ఉన్నాయి. గత మూడు సంవత్సరాల క్రితం ఐనెల్లిలో స్త్రీనిధి రుణాలకు సంబంధించి రూ.21 లక్షలు దుర్వినియోగం అయినట్లు ఆడిట్ అధికారుల బృందం చెప్పారు. మహిళా సంఘం అధ్యక్షురాలు రూ.10 లక్షలు, సీసీ రూ.10 లక్షలు చెల్లించాలని కూడా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే, తాను డబ్బులు దుర్వినియోగం చేయలేదని సీసీ అధికారుల ఎదుట వాపోయింది. ఈ విషయంలో గత మూడు రోజుల క్రితం మండల సమాఖ్య కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఉదయ్‌కుమారి మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ఇంకా మూడు సంఘాల సభ్యులు రూ.4 లక్షల వరకు స్త్రీనిధి అప్పు నిల్వలు ఉన్నాయి. వాటికి సంబంధించి సంఘం సభ్యులతో మాట్లాడారు. దుర్వినియోగమైన నిధులు చెల్లించే వరకు గ్రామంలో ఒక్కరికి కూడా స్త్రీనిధి రుణం రాదని ఆమె స్పష్టం చేశారు. నెల రోజుల సమయంలో నిధులు రికవరీ చేస్తామని పేర్కొన్నారు. ఆమె వెంట జిల్లా మేనేజర్ రాజయ్య, తాండూరు మేనేజర్ సంతోష్, ఏపీఎం ఆనంద్‌కుమార్ ఉన్నారు.

13న క్రీడాపోటీలు

కొందుర్గు: మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ స్వాములు, బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. పోటీలు అండర్ 14, అండర్ 17 విభాగాలుగా చేసి నిర్వహిస్తామన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు చర్యలు

పంచాయతీ కార్యదర్శి మీన


గడ్డిమందు పిచికారీ చేయిస్తున్న మీన

దోమ : గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి మీన అన్నారు. మంగళవారం మండలంలోని బొంపల్లి గ్రామంలోని వీధుల్లో గడ్డి మందును పిచికారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి వార్డులో నాలాల శుభ్రం, సీసీ రోడ్ల గుంతలను పూడ్చుతున్నామన్నారు. వార్డుల్లోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు, వర్షాలు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చంద్రశేఖర్, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్, నర్సింహులు, మొగులయ్య, తాహేర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం బలోపేతమే లక్ష్యం

జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటయ్య


పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వెంకటయ్య

దోమ : సీపీఎం పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం .వెంకటయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఎం మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి అనునిత్యం పోరాటం చేస్తున్నామన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఓసారి గ్రామశాఖ నుంచి ఆల్ ఇండియా కమిటీ వరకు మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు, పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా ముందుకు సాగుతామని చెప్పారు. ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తే పోరాటం చేస్తామన్నారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు రైతుల పంటలు తీవ్రంగా నష్టపోయాయని, ప్రభుత్వం ఆదుకునేలా రైతుల పక్షాన ఉంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో మండలంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను కొనసాగిస్తే, అవి ప్రస్తుతం అర్ధంతరంగా నిలిచిపోయాయని వాపోయారు. వాటిని పూర్తిస్థాయిలో నిర్మించి అర్హులకు అందించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సత్తయ్య, మహిపాల్‌రెడ్డి, రఘురాం, చెన్నారెడ్డి, మొగులయ్య, ప్రభు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


ఎంపికైన క్రీడాకారులతో మున్సిపల్ చైర్మన్ అశోక్‌కుమార్

మున్సిపల్ చైర్మన్‌అశోక్‌కుమార్

పరిగి: క్రీడలతో మానసికోల్లాసం పెంపొందుతుందని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్ పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలో 68వ ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14,1 బాలబాలికల క్రికెట్ పోటీలను నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో 150 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 32 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ..విద్యతో పాటు క్రీడల్లో ప్రతి ఒక్కరూ రాణించాలన్నారు.ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో క్రీడాకారులకు ప్రత్యేక కోటా ఉంటుందన్నారు. ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. కావునా, ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుంచే ఏదో ఒక క్రీడలో రాణించాలన్నారు. కార్యక్రమంలో క్రికెట్ సెలక్షన్ జోనల్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, పీడీలు కృష్ణమూర్తి, ఖాజ, వెంకట్‌రాములు, సత్తయ్య పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య సంరక్షణకు చర్యలు

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి


రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి

షాద్‌నగర్: మహిళల ఆరోగ్య సంరక్షణకు వైద్యారోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చింపోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో డాక్టర్ విజయలక్ష్మి పాల్గొని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చిన మహిళలందరికీ కావాల్సిన మందులను అందజేయాలని సూచించారు. అదేవిధంగా బీపీ, షుగర్ ఉన్నవారిని గుర్తించాలన్నారు. వైద్యాధికారుల సూచనల మేరకు అవసరమైన మహిళల నుంచి రక్తనమూనాలు సేకరించి కొండాపూర్‌లో ఉన్న టీహబ్‌కు పంపించాలని చెప్పారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత ఉంటే వెంటనే జిల్లా ఫార్మసీకి ఇండెంట్ పంపించి మందులను తెప్పించుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వ్యాధులు రాకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వేడిపదార్థాలను తినాలని సూచించారు. డెంగీ, చికున్‌గున్యా, మలేరియా వ్యాధులు దోమల నుంచి వస్తాయని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే సమీపంలో ఉన్న వైద్యులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 65 మంది మహిళలను పరీక్షించినట్లు తెలిపారు. అందులో 14 మంది నుంచి రక్తనమూనాలు సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది సంధ్య, ప్రవీణ ఉదయ్‌కుమార్, శివ, ఆశ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం


హాస్టల్‌ను పరిశీలిస్తున్న రాజారత్నం

మండల ప్రత్యేకాధికారి రాజారత్నం

కేశంపేట: హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని మండల ప్రత్యేక అధికారి, ఏడీఏ రాజారత్నం సూచించారు. మంగళవారం కేశంపేట మండలం కొత్తపేటలో ఉన్న బీసీ బాలుర హాస్టల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులు వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయన్నారు. హాస్టల్ పరిసరాలతో పాటు మరుగుదొడ్లను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలని సూచించారు. మంచినీటి నల్లాల వద్ద నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలన్నారు. వంట గదిని శుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలోఎంపీఓ కృష్టయ్య, పంచాయితీ కార్యదర్శి తదిరులు పాల్గొన్నారు.

పోరాట యోధురాలికి
ఘన నివాళి


దౌల్తాబాద్‌లో..

జిల్లా వ్యాప్తంగా మంగళవారం వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆయా గ్రామాల్లో ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముందు వరుసలో నిలిచిన ఆమె పోరాట పటిమకు నిదర్శనమన్నారు. వెట్టిచాకిరి, అణిచివేతకు ఎదురొడ్డి నిలిచిన వీర మహిళ అని కొనియాడారు.


తాండూరు టౌన్ : ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న స్వప్నపరిమళ్


కొడంగల్ రూరల్ : ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


పరిగి: ఐలమ్మ వర్ధంతి వేడుకలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు


కుల్కచర్లలో..


తాండూరు టౌన్ : ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు